



# విజయభాను





విశాఖపట్నం, బుధవారం 29-05-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 224 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# కీలక అడుగులు

- జగన్ ప్రమాణస్వీకారానికి చకచకా ఏర్పాట్లు
- మే 30న నవ్యాంధ్ర నయా సీఎంగా జగన్
- అదే రోజే కీలక ప్రకటనలు..
- నవరత్నాలు అమలు.. రాష్ట్రంలో లోటుబడ్జెట్.. పోలవరంపై ప్రత్యేక దృష్టి.. శాఖల వారీగా సమీక్ష..
- ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా మాజీ సీఎస్ అజయ్ కల్లాం!



అమరావతి: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఏపీ సీఎంగా ప్రమాణం చేసిన మరుక్షణం నుంచే కీలక అడుగులు వేయడానికి సిద్ధమవుతున్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే రోజున కీలకమైన ప్రకటనలు చేసేందుకు సమాయత్తమయ్యారు.

ఏపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి నవ్యాంధ్ర నయా సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. ప్రమాణం చేసిన మరుక్షణం నుంచే కీలక అడుగులు వేయడానికి సిద్ధమవుతున్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే రోజున కొన్ని కీలకమైన ప్రకటనలు చేసేందుకు వైఎస్ జగన్ సమాయత్తమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ అంశాలపై మాజీ సీఎస్ అజయ్ కల్లాంతో సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. మాజీ సీఎస్ అజయ్ కల్లాంను వైఎస్ జగన్.. ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించుకునే అవకాశం ఉంది.

నవరత్నాల అమలుకు సంబంధించి కీలక ప్రకటనలు చేయడంతో పాటు.. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్న నేపథ్యంలో ఆర్థికాంశాల్లో క్రమశిక్షణ విషయమై వైఎస్ జగన్ ప్రకటనలు చేయనున్నట్లు సమాచారం.

సోమవారం (మే 27) జగన్‌తో సుదీర్ఘంగా భేటీ అయిన అజయ్ కల్లాం రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో పాటు వివిధ శాఖలకు సంబంధించి తీసుకోవాల్సిన కొత్త నిర్ణయాలపై చర్చించినట్టు సమాచారం.

మరోవైపు.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం కూడా శాఖల వారీగా సంక్షిప్తంగా సమాచారాన్ని వైఎస్ జగన్‌కు అందించారు. పోలవరం ప్రాజెక్టుపై జగన్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకూ ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం ఎంత? ఇంకా కేంద్రం నుంచి ఎంత రావాల్సి ఉంది? ఎంతమేరకు పనులు పూర్తయ్యాయనే అంశాలను వైఎస్ జగన్‌కు సీఎస్ వివరించినట్టు సమాచారం. అమరావతి రాజధాని నిర్మాణంపై కూడా జగన్‌కు సీఎస్ వివరాలు తరువాయి 2లో..

## నా ప్రమాణ స్వీకారానికి మీరు రావాలి

**రాష్ట్రాభివృద్ధికి సలహాలివ్వాలి .. చంద్రబాబుకు ఫోన్ చేసిన జగన్**



అమరావతి: కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ .. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుకు ఫోన్ చేశారు. తన ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని ఇప్పటికే పలువురు నేతలకు స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానం పలుకుతున్న జగన్.. మంగళవారం చంద్ర బాబుకు ఫోన్ చేశారు. ఈనెల 30న జరిగే తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరువాయి 2లో..

### కష్టాలు మరిచి.. ఎన్టీఆర్ స్ఫూర్తితో

## ముందుకుపోదాం

- ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. మహాశక్తి
- సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్
- సంక్షేమం-అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు
- నా కుటుంబం కంటే పార్టీనే ముఖ్యం
- ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల్లో చంద్రబాబు



గుంటూరు: జిల్లాలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆంధ్రుల ఆరాధ్యుడు, అన్నగారు ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ అన్నగారు, ఏపీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. మన కష్టాలు మర్చిపోయి అన్నగారు ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని బాబు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. ఎన్టీఆర్ ఓ శక్తి అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ కోసం తరువాయి 2లో..

## పరిషత్ ఓట్ల లెక్కింపు తేదీ ఖరారు



హైదరాబాద్: తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు తేదీ ఖరారైంది. జూన్ 4న ఓట్లు లెక్కించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నిర్ణయించింది. రాష్ట్రంలోని మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు మే 6, 10, 14 తేదీల్లో మొత్తం మూడు విడతల్లో జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఓట్లను జూన్ 4న ఉదయం 8గంటల నుంచి లెక్కించనున్నారు. జూన్ 4 కంటే తరువాయి 2లో..

## మీ అఖండ విజయానికి శుభాకాంక్షలు



దిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో దేశ ప్రధానిగా నరేంద్రమోదీ రెండోసారి బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నెల 30న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, భాజపా అగ్రనేతలు ఎల్‌కే అడ్వాణీ, మురళీ మనోహర్ జోషీలను మర్యాదపూర్వకంగా కలిసిన మోదీ.. తాజాగా మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో భేటీ అయ్యారు. మంగళవారం ఉదయం తమ నివాసానికి వచ్చిన మోదీని ప్రణబ్ సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల్లో అఖండ విజయం సాధించినందుకు శుభాకాంక్షలు చెబుతూ స్వయంగా మిఠాయి తినిపించి మోదీ నోరు తీపిచేశారు. ఈ ఫొటోలను మోదీ తరువాయి 2లో..






### ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో

## చిరస్మరణీయుడు

- ఎన్టీఆర్ ఘాట్‌వద్ద కనీస ఏర్పాట్లు లేవు
- ఒక్క బ్యానరైనా కానరాలేదు
- బాబు అన్యాయాలు, కుట్రలకు తగిన శాస్తి జరిగింది
- ఘాట్ వద్ద రాజకీయాలు మాట్లాడొద్దు
- లక్ష్మీపార్వతి ప్రసంగాన్ని అడ్డుకున్న శ్రేణులు



హైదరాబాద్: నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఆయన సతీమణి లక్ష్మీపార్వతి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఎన్టీఆర్‌ఘాట్ వద్ద కనీస ఏర్పాట్లు చేయకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఘాట్ వద్ద కనీసం ఒక్క బ్యానర్ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. చంద్రబాబు చేసిన అన్యాయాలు, కుట్రల వల్ల తగిన శాస్తి జరిగిందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులన్నీ జగన్ సరిదిద్దుతారనే నమ్మకం ఉందన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘాట్ వద్ద రాజకీయాలు మాట్లాడవద్దని లక్ష్మీపార్వతి ప్రసంగాన్ని అడ్డుకున్నారు. లక్ష్మీపార్వతికి తరువాయి 2లో..










# నేడు మర్రివలస రామాలయం ప్రారంభం

రావికమతం : మండలంలోని మర్రివలసలో నూతనంగా నిర్మించిన రామాలయను ఈ నెల 29న ప్రారంభోత్సవం చేయనున్నారు. గ్రామస్థులంతా విరాళాలు వేసుకొని ఈ ప్రాంతంలో ఎక్కడా లేని విధంగా ఆలయాన్ని నిర్మించడం గమనార్హం. ఏడాదిగా గ్రామస్థులంతా ఒక్కటై ఈ ఆలయాన్ని అపూర్వకంగా తీర్చిదిద్దారు. ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీవిఘ్నేశ్వర స్వామి, సర్వసతీదేవి విగ్రహాలతో పాటు శ్రీసీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి విగ్రహాలను ఈ నెల 29న ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే యాగశాల, పూజా ఏర్పాట్లు సిద్దం చేశారు. ఆ గ్రామంలో జీర్ణోద్ధరణకు చేరిన పూర్వపు ఆలయాన్ని తొలగించి ఆ స్థానంలో నూతన ఆలయాన్ని నిర్మించారు. ఆలయ గోపురంపై సకల దేవతా మూర్తుల విగ్రహాలు తీర్చిదిద్దారు. ఆలయం ద్వారం వద్ద గరుత్మంతుని విగ్రహాలు ఆలయ ప్రహారీపై రామచరితను చాటిచెప్పేలా ఒక్కో ఘటాన్ని వివరిస్తూ శిల్పాలను చెక్కించారు. సంజీవని పర్వతాని తీసుకువచ్చే హనుమంతుని శిల్పం, వటపత్రశాయి శిల్ప ఆకట్టుకుంటున్నాయి.

ఆయన ప్రాంగణంలో చలువ పందిళ్లతో అలంరించారు.

జీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ వారు కోరారు.

# ఎమ్మెల్యేగా ఎన్నికైన గణేష్‌కు అభినందనలు



నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన పెట్ల ఉమాశంకరగణేష్‌కు మంగళవారం పలువురు అభినందించారు. మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారం ఇమ్మానుయేల్ మినిస్ట్రీట్ వ్యవస్థాపకులు కె.జీవనరాయ్ కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన చేశారు. అంతేకాకుండా పలువురు ప్రముఖులు, మండలాల నాయకులు, కార్యకర్తలు గణేష్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## సిపిఎస్ అధ్యక్షుడు రామాంజనేయులు సస్పెండ్‌ను రద్దు చేయాలి

గొలుగొండ : సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు సస్పెండ్ రద్దు చేయాలని సిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారావు డిమాండ్ చేశారు. గొలుగొండలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సిపిఎస్ రద్దు కోసం నిరంతరం పోరాటాలు సాగించిన రాష్ట్ర అధ్యక్షుడ్ని సస్పెండ్ చేయడం తగదన్నారు. సమస్యలపై స్పందించే వారిని ఇలా వేధించరాదన్నారు. ఈ సమావేశంలో గొలుగొండ సిపిఎస్ అధ్యక్షుడు లోవ రామేశ్వరరావు, రవి శంకర్, బంగారు అప్పలనాయుడు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



సింహాచలం : 72 వ వార్డు పరిధి సింహాచలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 96 వ జయంతి వేడుకులు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జయంతి పురష్కరించు కొని మెయిన్ రోడ్డులోఏర్పాటుచేసిన

కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగు వాడి ఆత్మగౌరవం నినాదంగా పార్టీని నెలకొల్పి తక్కువుకాలంలో పార్టీని గెలిపించి సత్తా చాటారని ఇందిరా మరణానంతరం మొత్తం దేశం అంతటా కాంగ్రెస్ విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు మాత్రం టీడీపీ కి పట్టం కట్టారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నిరాశ నిస్పృహలు పా్రదోలి లోకల్ ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలని నాయకులు అన్నారు అనంతరం ప్రజలకి పులిహోర పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ ,72 వ వార్డు అధ్యక్షుడు పిసిని వరహానరసింహం ,పార్టీ స్పోక్స్ పర్సన్ సతివాడ శంకరరావు, మాజీ ఎమ్మెల్యే కర్రిసీతారాం ,కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి స్వామి ,లంక సత్తిబాబు, గుసిడి బాబు పంచదార్ల శ్రీనివాసరావు ,లండ శ్రీను మేకా కాసుగోపాల్ ఇతర టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పద్మనాభంలో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి



భీమునిపట్నం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ డా.నందమూరి తార కరామారావు 97వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఒక మహోన్నత వ్యక్తి, తెలుగువారి గుండెల్లో చెరగణి ముద్రవేసుకున్న మహానటుడు నందమూరి తారక రామారావు ఆయన జయంతిని జరుపు కోవడం ఎంతో ఆనందమని, తెలుగువారికి ఏదో ఒకటి చేయాలన్న దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ ని స్థాపించారని , జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలన్నింటిని ఒకతాటి మీదకి తెచ్చి నేషనల్ ఫ్రంట్ ని ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో రాజకీయ సంచలనమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దామోదరావు, టి.డి.పి నాయుకులు కాళ్ళ. నగేష్, సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన జంపపాలెం విద్యార్థి

యలమంచిలి రూరల్ : మండలంలోని జంపపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి అర్హత సాధించినట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ ఇమామ్ తెలిపారు. తమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు 15 మందికి నవోదయ పరీక్షలకు శిక్షణ ఇచ్చామన్నారు. వీరంతా పరీక్షలకు హాజరవ్వగా గుంట్ల రామ్‌చరణ్ అనే విద్యార్థి అర్హత సాధించినట్టు తెలిపారు. రామ్‌చరణ్ నవోదయకు ఎంపికపై తల్లిదండ్రులు శివశంకరరావు, మానస, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## కూలీలు వడదెబ్బకు గురికావద్దు

రోలుగుంట : బుచ్చింపేట పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల వద్ద కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారి సునీత అవగాహన కల్పించారు. ఉదయం 6 గంటలకే వచ్చి పనులు చేసుకొని ఎండ ముదరక ముందే ఇళ్లకు చేరాలన్నారు. నీరు, పళ్లరసం వాడాలన్నారు. మాంసాహారం తగ్గించాలని మద్యం సేవించరాదన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు వినియోగించాలన్నారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

## అరకు ఎంపి విజేత మాధవికి అభినందనలు

కొయ్యూరు : అరకు ఎంపిగా విజయం సాధించిన గొడ్డేటి మాధవికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. శరభన్నపాలెంలోని స్వగృహంలో ఆమెను పాడేరు నియోజకవర్గ వైసిపి నాయకులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో సింహాచలం, బాలుశంకర్, మల్లేష్, జోగిరాజు, భీమరాజు, నూకరాజు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న వైసీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



సింహాచలం : శ్రీవరాహలక్ష్మీనరసింహస్వామివారిని మంగళ వారం నాడు వైయస్ఆర్ సీపీ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు . సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా .బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేసారు . అనంతరం లక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

## కోటమ్మతల్లి ఆలయం వద్ద అన్నసమారాధాన

నాతవరం : నాతవరం కోటమ్మతల్లి వనం వద్ద మంగళవారం అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ ఆరు వారాలుగా నిర్వహిస్తున్న భజన కార్యక్రమాలతో పాటు ప్రతీ మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ మేరకు మంగళవారం నాడు అన్నసమారాధాన కార్యక్రమం జరిగింది.

### పాఠశాలల ఆవరణలో నోటు పుస్తకాలు అమ్మితే చర్యలు

ఎంఇఒ సాయిశైలజ

నర్సీపట్నం : ప్రైవేటు పాఠశాలలు ఆవరణలో యాజమాన్యాలు విద్యార్థులకు నోటు పుస్తకాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం ఎంఇఒ సాయిశైలజ హెచ్చరించారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్కూల్ ఆవరణలో నోటు పుస్తకాలు అమ్మడం నిషేధమన్నారు. ఎవరైనా అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా పుస్తకాలు అమ్మినట్లు అయితే వెంటనే 9492589220 నెంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## నందమూరి 96వ జయంతి వేడుకలు



అమలాపురం : తూర్పుగోదావరి జిల్లా ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు రాయుడు బాబ్జి,కోనసీమ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు పెమ్మాడి సాయిబాబు ఆద్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 96వ జయంతి వేడుకలు అమలాపురం హరిమనోవికాస్ మానసిక వికాలాంగుల కేంద్రంలో జరిగింది.కేక్‌కట్‌చేసి అనంతరం వికలాంగులకు బోజనంలు ఏర్పాటు చేసారు.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర టిఎన్‌టియుసి నాయకులు కుసుమ సూర్యరామోహన్‌రావు హాజరైనారు. ఈకార్యక్రమంలో పరమట శ్యామ్,కోనసీమ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు మట్టా మాదవ్‌గౌడ్,ఎస్.రాజశుఖర్,కొప్పనాతి వెంకట్రాజు, గంపల వెంకట్రావు, జి.రాజకుమార్, రాయుడు శ్రీను,రాజులపూడి సురేష్,బీర దర్మరావు,అబిమానులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## నా ప్రమాణ స్వీకారానికి మీరు రావాలి

రావాలని ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధికి విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని జగన్ ఆయనకు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.

ఈనెల 30న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో జగన్ ప్రమాణ స్వీకారం చేయనున్న విషయం తెలిసిందే. ఈకార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే అధికార యంత్రంగా అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

## కీలక అడుగులు

అందజేశారు.. మే 30న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత శాఖల వారీగా సమీక్ష నిర్వహించడానికి జగన్ సమాయత్తమవుతున్నారు. జూన్ 1 నుంచి 5 వరకు శాఖల వారీగా జగన్ సమీక్షలు నిర్వహించనున్నట్లు సమాచారం. పూర్తిస్థాయిలో నిర్ణయాలు అమలు చేసే దిశగా ఆయన వడివడిగా అడుగులు వేస్తున్నారు.

30న ట్రాఫిక్ మళ్లింపు ఇలా..

ఈ నెల 30వ తేదీన జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. గురువారం మధ్యాహ్నం 12.23 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమం కోసం ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు 5 వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు పలుచోట్ల వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. ఈ వేడుకకు హాజరుకానున్న గవర్నర్ నరసింహన్, తెలంగాణ సీఎం కేసీఆర్ క్వానాయ్ కోసం ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారు. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల కోసం మరో మార్గం సిద్ధం చేస్తున్నారు. ప్రజాప్రతినిధుల వాహనాల పార్కింగ్ కోసం ఏఆర్ మైదానం కేటాయించారు. అలాగే అధికారులు, వారి సిబ్బంది, సహాయకుల వాహనాలను బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల, స్టేట్ గెస్ట్‌హౌస్‌లో నిలపాల్సి ఉంటుంది.

గురువారం రోజున ట్రాఫిక్ డైవర్షన్‌కు సంబంధించిన వివరాలు..

విశాఖపట్టణం నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు హనుమాన్ జంక్షన్, నూజివీడు, విస్సన్నపేట, వైరా, ఖమ్మం, సూర్యాపేట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.

హైదరాబాద్ నుంచి విశాఖపట్టణం వెళ్లే వాహనాలను ఇబ్రహీంపట్నం, మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్ మీదుగా మళ్లిస్తారు.

విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే వాహనాలు గుంటూరు, తెనాలి, బాపట్ల, అవనిగడ్డ, చల్లపల్లి, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లాలి.

హైదరాబాద్ నుంచి చెన్నై మధ్య రాకపోకలు నార్కట్‌పల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, అడవినెక్కలం, మేదరమెట్ల, ఒంగోలు మీదుగా సాగనున్నాయి.

## కష్టాలు మరిచి.. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకుపోదాం

రాజకీయాల్లోకి వచ్చారన్నారు.

ఆయనకే ఓటమి తప్పలేదు..!

ఏపీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడిన ఆయన.. ఎన్టీఆర్ అంతటి నాయకుడికి కూడా ఓటమి తప్పలేదన్నారు. కానీ ఎన్టీఆర్ ఏనాడు అధైర్యపడలేదన్నారు. మనం కూడా అదే ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని నేతలు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా బాబు చెప్పుకొచ్చారు. ప్రతి తెలుగువాడు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించాలన్నారు. మనకు ఎన్నో ఇబ్బందులు ఉన్నా సంక్షేమం-అభివృద్ధిని మాత్రం నిర్లక్ష్యం చేయలేదన్నారు. నాలుగు రోజులుగా ఎంతో మంది తన దగ్గరికొచ్చి బాధపడ్డారన్నారు. మూడున్నర దశాబ్దాలుగా మీకు అండగా ఉన్నా.. ఇప్పుడు కూడా మీతోనే ఉంటానని నేతలు, కార్యకర్తలకు, అభిమానులు బాబు అభయమిచ్చారు.

అందర్నీ నేను చూసుకుంటా!

నా కుటుంబం కంటే నాకు పార్టీనే ముఖ్యం. మళ్లీ మునుపటిలాగే పోరాటం చేద్దాం. ఎన్నికల ఫలితాలపై సమీక్షలు చేసుకుందాం. కార్యకర్తలు చెప్పే వాటిని విని ముందుకు సాగుదాం. ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చి బాధ్యతగల ప్రతి పక్షంగా పని చేద్దాం. ఎవరి స్థాయిలో వారు సమీక్ష చేసుకొని పార్టీ పటిష్టతకు కృషి చేయాలి. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని టీడీపీకి పూర్వ వైభవం కోసం కృషి చేద్దాం. ఎవ్వరూ అధైరపడవద్దు. కార్యకర్తలను నేను కాపాడుకుంటాను. మీకు అన్ని విధాలా అండగా ఉంటాను అని చంద్రబాబు కార్యకర్తలు, నేతల్లో నూతనోత్సాహం నింపారు.

## మీ అఖండ విజయానికి శుభాకాంక్షలు

ట్విటర్ ద్వారా పంచుకున్నారు. ప్రణబ్ దాదాను కలవడం ప్రతిసారి ఓ మహోన్నత అనుభవం. ఆయన పరిజ్ఞానం, ప్రావీణ్యం అసమానమైనవి. గొప్ప రాజనీతజ్ఞుడు. ఈ దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయనను కలిసి ఆశీర్వాదం తీసుకున్నాను అని మోదీ ట్విటర్‌లో పోస్టు చేశారు.

కాగా.. ఇప్పటివరకు భాజపా నేతలనే కలిసిన మోదీ.. తొలిసారిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన ప్రణబ్‌ను తన ఇంటికి వెళ్లి మరీ కలవడం విశేషం. రాజకీయాలను పక్కనబెడితే వ్యక్తిగతంగా ప్రణబ్‌ను మోదీ అమితంగా ఇష్టపడతారు. ప్రణబ్‌పై తనకున్న అభిమానాన్ని మోదీ పలు సందర్భాల్లో వెల్లబుచ్చారు కూడా. రాష్ట్రపతిగా పదవీవిరమణ చేసిన సమయంలో ప్రణబ్ తన తండ్రిలాంటి వ్యక్తి. మార్గదర్శకుడు అని మోదీ పేర్కొన్నారు. అటు ప్రణబ్ కూడా మోదీ మాటలు తన మనసుకు హత్తుకున్నాయంటూ అభిమానాన్ని చాటుకున్నారు.

## పరిషత్ ఓట్ల లెక్కింపు తేదీ ఖరారు

ముందే లెక్కింపు చేపట్టాలని భావించినప్పటికీ.. నల్గొండ, వరంగల్, రంగారెడ్డి శాసనమండలి ఎన్నిక ఈ నెల 31న జరగనుంది. ఆ ఓట్ల లెక్కింపు జూన్ 3న ఉండటంతో అవి ముగిసిన వెంటనే పరిషత్ ఓట్ల లెక్కింపు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజు ఫలితాలను ప్రకటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 లెక్కింపు కేంద్రాల్లో 978 లెక్కింపు హాళ్లలో ఈ లెక్కింపు ప్రక్రియి కొనసాగుతుంది. సుమారు 34వేల మంది సిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొంటారు.

## ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు

చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేయడంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఎన్టీఆర్ ఘాట్‌ను తెరాస ప్రభుత్వం అలంకరణ చేయకపోవడంపై తెదేపా కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శంషాబాద్‌లో 11కిలోల పసిడి పట్టివేత

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీగా బంగారాన్ని పట్టుకున్నారు. పక్కా సమాచారం అందడంతో అప్రమత్తమైన అధికారులు దుబాయి నుంచి శంషాబాద్ వచ్చిన ఓ ప్రయాణికురాలి లగేజీని తనిఖీ చేశారు. ఆమె బ్యాగు నుంచి సుమారు 11.1కిలోల బంగారంతో పాటు 1.5 కోట్ల విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నట్టు డీఆర్ఐ అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న ఏడు క్లాత్ ప్యాకెట్లలో బంగారం, విదేశీ కరెన్సీని తరలిస్తున్నట్టు గుర్తించామని వివరించారు. ఆ మహిళను అరెస్టుచేసి విచారణ చేస్తున్నట్టు వెల్లడించారు.

దుబాయిలో ఈ మహిళకు బంగారాన్ని ఎవరు ఇచ్చారు? ఇక్కడ ఎవరికి ఇవ్వమని చెప్పారు? గతంలో ఏమైనా బంగారాన్ని అక్రమంగా రవాణా చేసిందా? తదితర కోణాల్లో ఆరా తీస్తున్నట్టు డీఆర్ఐ అదనపు డైరెక్టర్ ప్రసాద్ తెలిపారు.

# జగన్‌ను కలిసిన రమణదీక్షితులు

తిరుమల: వైకాపా అధినేత, ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి జగన్ తిరుమల చేరుకున్నారు. పద్మావతి అతిథిగృహం వద్ద ఆయనకు ఘనస్వాగతం లభించింది.

తితిదే ఈవో అనిల్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు జగన్‌కు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం జగన్‌ను శ్రీవారి ఆలయ మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు కలిశారు.

ఈ రాత్రికి పద్మావతి అతిథిగృహంలోనే జగన్ బస చేయనున్నారు. బుధవారం ఉదయం 8.15 నిమిషాలకు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకోనున్నారు. అనంతరం కడప పర్యటనకు వెళ్తారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయంలో జగన్‌కు చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన వైకాపా ఎమ్మెల్యేలు, నేతల ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి అలిపిరి వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత జగన్ తిరుమల చేరుకున్నారు.

# సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు



## 'అన్న', దివంగత నేతకు నివాళి ఘనంగా ఎన్టీఆర్ జయంతి

కంచరపాలెం: సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే భావనతో దివంగత నేత, స్వర్గీయ నందమూరి తారక రామారావు 'అన్న' నందమూరి తారక రామారావు 96వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు 37 వార్డు తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు గంకల అప్పారావు ఎన్టీఆర్ చిత్రపటం వద్ద ఘన నివాళి అర్పించారు.

మంగళవారం ఉదయం స్థానిక ఇందిరానగర్-3 తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంకల ఆధ్వర్యంలో పుష్పాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం నలుమూలల చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, ప్రతీ పేదవాడికి కూడు ,గూడు ,గుడ్డ ఉండాలని ద్యేయంతో పని చేసిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల వారికీ రాజ్యాధికారాన్ని కట్ట బెట్టిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ అన్న నంద మూరి తారక రామారావు అని, అయన మన మధ్య లేక పోయిన ప్రతి తెలుగువాడి హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయారని గంకల అప్పారావు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవాల నారాయణ స్వామి ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,మహిళలు , యువకులు పాల్గొన్నారు .

## గిరిజనుల ఉత్పత్తులను జిసిసి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి

- గిరిజనుల పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలి
- వ్యాపార ధోరణి విడనాడి, గిరిజన సంక్షేమానికి పాటు పడాలి
- అరకు శాసన సభ్యుడు శెట్టి ఫల్గుణ



విశాఖ సిటీ : గిరిజనులు ఉత్పత్తులను పూర్తిస్థాయిలో గిరిజన సహకార సంఘం(జిసిసి) కొనుగోలు చేసి వారికి తగిన గిట్టుబాటు ధరను కల్పించాలని అరకు శాసనసభ్యుడు శెట్టి ఫల్గుణ అన్నారు. మంగళవారం ఉదయం ఆయన బీచ్‌రోడ్డులోని జిసిసి ప్రధాన కార్యాలయంలో జిసిసి ఎండి జి.బాబురావు నాయుడుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను జిసిసి ఎండి దృష్టికి తీసుకువెళ్లారు.

ప్రధానంగా గిరిజన ప్రాంతాలలో ఉత్పత్తిచేసే ప్రతీ వస్తువును జిసిసి కొనుగోలు చేయాలని కోరారు. తద్వారా గిరిజనుల ఉత్పత్తులకు పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. లేని పక్షంలో గిరిజనుల కష్టం దళారుల చేతిలోనికి, వ్యాపారస్థులకు చేరిపోతుందన్నారు. ఎంత కష్టపడి పండించినా తగిన గిట్టుబాటు ధర లభించక వారి కష్టం వృధా అవుతోందని వివరించారు. గిరిజన ప్రాంతాలలో లభించే అడ్డాకులు, పసుపు వంటి ఉత్పత్తులను సైతం జిసిసి పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి గిరిజనుల ఆర్థికంగా చేదోడుగా నిలవాలని సూచించారు.

జిసిసి వ్యాపారాత్మక దృష్టిని విడనాని గిరిజనుల సంక్షేమం దిశగా కృషిచేయాలన్నారు. కేవలం లాభాలే ప్రధానంగా ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని ఇది ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. గిరిజనుల ప్రగతి ప్రధానంగా ఉత్పత్తుల సేకరణ, కొనుగోలు జరగాలని సూచించారు.

జిసిసిలో పనిచేస్తున్న ఉద్యోగుల పదోన్నతలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎటువంటి పైరవీలకు తావివ్వకుండా న్యాయ బద్ధంగా వీటిని అందించాలన్నారు. కొందరికి రాజకీయ సిఫార్సులకు లోబడి అడ్డగోలుగా పదోన్నతులు, ఉన్నత పదవులు కట్టబెట్టారని జిసిసి ఎంబి బాబు రావు నాయుడుకు వివరించారు.

జిసిసి ప్రధాన కార్యాలయాన్ని గిరిజన ప్రాంతానికి తరలించాలని కోరారు. గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా దీనిని ఏజన్సీలో సత్వరం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఐటిడిఏ తరహాలో జిసిసిని గిరిజనులకు చేరువగా ఏర్పాటు చేస్తే వారికి మరింత సమర్ధవంతమైన, సత్వర సేవలు అందించడం సాధ్యపడుతుందన్నారు. ముంచింగ్ పుట్టులో నూతనంగా పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలాన్ని అందిస్తే వెంటనే పనులు ప్రారంభిస్తామని జిసిసి ఎండి హామీ ఇచ్చారు. అదే విధంగా ఉద్యోగులు సమస్య, ఉత్పత్తుల కొనుగోలు తదితర అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డుంబ్రిగుడ మండలంలో ఇండియన్ గ్యాస్ గొడౌన్ నిర్మించామని, త్వరలో ప్రారంభిస్తామన్నారు.

## ఇగ్నో అడ్మిషన్లలో ఎస్‌సి/ఎస్‌టిలకు ఫీజు మినహాయింపు

- ఎంపిక చేసిన డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులకు వర్తింపు
- ఆఫ్‌లైన్ ద్వారా అడ్మిషన్లు
- దరఖాస్తులు ఇగ్నో అధ్యయన కేంద్రాలలో, ప్రాంతీయ కేంద్రంలో లభ్యం

ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జూలై 2019 కి గాను ఎస్.సి/ఎస్.టి అభ్యర్ధులకు అడ్మిషన్ ఫీజు మినహాయించింది. ఎంపిక చేసిన 128 సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ కోర్సులలో చేరగోరే ఎస్.సి./ఎస్.టి అభ్యర్ధులకు జూలై 2019 సంవత్సరానికి గానూ ప్రవేశ ఫీజులో పూర్తి మినహాయింపు దొరుకుతుంది. ఈ మేరకు విశ్వ విద్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. అయితే ఉద్యోగులకు ఈ మినహాయింపు ఇవ్వబడదు. ఫీజు మినహాయింపు కోరే అభ్యర్ధులు ఆఫ్ లైన్ ద్వారా అనగా దరఖాస్తులు ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రానికి సమర్పించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన దరఖాస్తులు విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర పరిధిలోని ఇగ్నో అధ్యయన కేద్రాలలో గానీ, విశాఖపట్నం లోని ప్రాంతీయ కేంద్ర కార్యాలయంలో గానీ పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులు ఇగ్నో కార్యాలయానికి చేరడానికి చివరితేదీ సర్టిఫికేట్ కోర్సులకు 15 జూలై 2019, ఇతర కోర్సులకు 31 జూలై 2019. మరింత సమాచారంకోసం ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్నిగానీ ఇగ్నో అధ్యయన కేంద్రాల్ని గానీ సంప్రదించవచ్చు.

## నీటి ఎద్దడిని నివారించండి



అనంతగిరి : మండలంలో కొత్తూరు పంచాయతీ కేంద్రంలో మంచి నీటి ఎద్దడి గత రెండు నెలలుగా బాగా ఎక్కువగా ఉన్నది. గ్రామంలో సుమారు 115 కుటుంబాలు ఉన్నాయి. ఈ గ్రామమునకు మంచినీటి పథకం ఉన్నప్పటికీ అది అందుబాటులో లేక పోవడం వలన త్రాగునీరు బావిపైనే ఆధారపడి అర కిలోమీటరు దూరం నుంచి మంచినీరు తీసుకు వస్తూ ఉండేవారు. ఈ మధ్యకాలంలో ఎండల తీవ్రత ఎక్కువవడంతో బావిలో ఉన్న నీరు కూడా అడుగంటి పోవడంతో గ్రామస్తులకు నీటి సమస్య అధికమయింది. దీనితో గ్రామస్తులు త్రాగునీరు కొరకు బాధపడుతున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. త్రాగునీరు గురించి ఏమి చేయాలో తోచని పరిస్థితులలో గ్రామమునకు సమీపములో ఉన్న జామి తోట యజమాని శ్రీనివాస రావు గ్రామస్తులకు తన తోట నిమిత్తము సొంతంగా త్రవ్విం చుకున్న బోరు బావి నుంచి త్రాగునీరు అందిస్తున్నారు.

ఇప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామమునకు త్రాగునీరు అందించగలరని గ్రామస్తులు కోరుతున్నారు ,అలాగే ప్రతీరోజూ గ్రామస్తులకు త్రాగునీరు అందిస్తున్న జామతోట యజమాని శ్రీనివాసరావుకు కొత్తూరు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు

## గీతంలో ఘనంగా ఎనీటిఆర్ జయంతి



సాగర్‌నగర్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 97వ జయంతిని గీతం విశ్వవిద్యాలయంలోని ఎన్‌టిఆర్ పార్కులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామ కృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ విశ్వవిద్యాలయం అధికారులు రాజేంద్రప్రసాద్ గోవింద రాజులు, త్రిమూర్తులు, ప్రకాశ్, విశ్వవిద్యాలయం సిబ్బంది తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు.

ఈ సందర్భంగా గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామ కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రుల మన్ననలను పొంది, ఆంధ్రుల ఖ్యాతిని ఢిల్లీ స్థాయిలో వినిపించిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కిందన్నారు. రాజకీయరంగంలో అనూహ్యామైన విజయాలను సాధించి ప్రజలకు ఆత్మ బంధువు అయ్యారని కొనియాడారు. ఎన్‌టిఆర్ ఆశయ సాధన కోసం విశ్వవిద్యాలయం వివిధ సేవా కార్యక్రమాలను జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్), రోటరాక్ట్ క్లబ్ ల ద్వారా నగర పరిసర గ్రామలలోనూ, సిటీ పరిధిలోనూ విద్యార్థులచే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



నందమూరి తారక రామారావు గారు 96 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 28 వ వార్డు మహిళా సంఘాల అధ్యక్షురాలు శ్రీమతి విల్లురి తిరుమల దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి చక్రవర్తి మాట్లాడుతూ సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్లు అన్న ఆనాటి నినినాదమే, నాటికి,నేటికి ఏనాటికి మాకు స్ఫూర్తి అన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించు కొని 96 వ జన్మ దినోత్సవం శుభాకాంక్షలు అందరికీ తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో 28వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు సేవలు చిరస్మరణీయమని, ఆయన ప్రతి తెలుగు వాడి గుండెల్లో నిలిచే ఉంటారని టిడిపి సీనియర్ నాయకుడు విల్లురి చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ 28 వ వార్డు పార్టీ కార్యాలయంలో స్వర్గీయ, డాక్టర్

## వికలాంగులకు వృత్తి విద్యా శిక్షణ కేంద్రం

కొయ్యూరు : మండలంలోని వికలాంగులకు వృత్తి విద్యా శిక్షణా కేంద్రాన్ని విచ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్, పిఎం పాలెం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రెహమాన్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్ధులకు కంప్యూటర్ 10వ తరగతి ఉత్తీర్ణత, టైలరింగ్ 7వ తరగతి, ఆఫ్‌సెట్ స్క్రిన్ ప్రింటింగ్, బుక్ బైండింగ్, స్పైరల్ బైడింగ్, లామినేషన్, 5వ తరగతి కొవ్వొత్తుల, సుద్దముక్కల తయారేకి ఒక సంవత్సరం పాటు శిక్షణ ఇస్తారన్నారు.

జనశిక్షణ సంస్థాన్ వారిచే గవర్నమెంట్ సర్టిఫికేట్ ఇవ్వబడుతుందన్నారు. ఉచిత భోజన వసతి కల్పిస్తారన్నారు. పూర్తి వివరాలకు 0891 2781540, 9959382505 నెంబర్లను సంప్రదించాలని ఎంపిడిఒ తెలిపారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం**
**(టెలిఫోన్ నెం. 0891 2816350, ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ- టెండరు నోటీసు**

**కోటింగ్ నెం:ఆర్‌పివైపి/ఓటిఆర్/18-19/360**

1. నేవల్ డాక్‌యార్డు విశాఖపట్నం వద్ద వెకార్స్ విభాగము కొరకు సి నెం.66 యొక్క రిఫరెన్సు టెస్టు ఉపకరణముల యొక్క మరమ్మతులు & క్యాలిబ్రేషన్ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,03,800/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **15 జూన్ 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0052/1920** డిజిఎం(ఆర్‌పి)


## 'అన్న' చిరస్మరణీయుడు

### ఎన్టీఆర్ స్క్వేర్ వద్ద జయంతి వేడుకలు



న్యూకోలనీ : పేదల పెన్నిధి, ఆశాజ్యోతి, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న దివంగత నేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావుకు మరణం లేదని, వారు చిరస్మరణీయులని మాజ కార్పొరేటర్ గోగినేని సాంబశివరావు పేర్కొన్నారు.

మంగళవారం స్థానిక న్యూకాలనీ జంక్షన్‌లోగల ఎన్టీఆర్ స్క్వేర్‌నందు ఎన్టీఆర్ 96వ జయంతి సందర్భంగా ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎ. రెహమాన్ పాల్గొనగా, ఎన్‌టిఆర్ సేవా సంఘం అధ్యక్షుడు దువ్వి కాళీప్రసాద్, ప్రధాన కార్యదర్శి కన్నం వెంకట రమణారావు, ఎం. రామకృష్ణ, గుజ్జి అప్పారావు రెడ్డి, ఎం. శ్రీకృష్ణ, పైడిరాజు, రాజేశ్వరి, పద్మ, భ్రమరాంబ, శ్రీవేణి, రాపేటి రామారావు, జనపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు ఆసరాగా..

తగరపువలస : అనాధులను ఆదుకోవాలంటే మంచి మనసు ఉండాలనీ జె.డి లక్ష్మి నారాయణ అన్నారు.

మండలంలోని గొల్లల తాళ్ళవలస గ్రామంలో వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు అనాధ బాలల సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవంనకు ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధపిల్లలను ఆదుకోవాలంటే మంచి మనసు ఉండాలనీ ఆమనసు అందరిలో ఉండదనీ ఏ కొందరిలో ఉంటుందనీ అన్నారు. వుయ్ కేర్ యు,హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో ఈ ట్రస్ట్ ప్రారంభోత్సవం నకు నేను రావడం చాలా ఆనందంగా ఉందనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం . వైఎస్సార్ సీపీ నాయకులు ,కే.సి. ఆర్, రాయపాలెం శ్రీను, మొకర నర్సింగరావు, జీరు వెంకటరెడ్డి, రమణ, భారతి, కిరణ్, మణికంఠ నాగరాజు, జి. ఆర్. ఉమ., నందిక శ్రీను , రమణ, స్నిగ్ధేవి ఫౌండేషన్ శ్రీరామ్ , ముత్యాలరావు, టి.డి.పి.నాయకులు బమ్మిడి ఉమాదేవి ,గంటా నూకరాజు , కోరాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కందుకూరి శత జయంతి వేడుకలు

భీమునిపట్నం : ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు ఆద్వర్యంలో స్థానిక నెహ్రూ ప్రాథమిక పాఠశాలలో కందుకూరి వీరేశలింగం శత జయంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. కందుకూరి వీరేశలింగం శత జయంతి వేడుకలు పురస్కరించుకుని ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం నవ యుగ వైతాళికుడని, సంఘ సంస్కర్త గా పేరున్న వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమం లో పండిట్ నెహ్రూ జీవీఎంసీ ఉన్నత పాఠశాల అధ్యాపకులు, ఆదర్శ హిందీ ప్రేమీమండలి హిందీ టీచర్ దుర్గా సౌమ్య తదితరులు పాల్గొన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం**
**(టెలిఫోన్ నెం. 0891 2816350, ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ- టెండరు నోటీసు**

**కోటింగ్ నెం:ఆర్‌పివైపి/ఆర్‌టిసి/18-19/145(ఎ)**

1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్ఎఫ్‌బి విభాగము కొరకు 09 నెం.లు 800 టన్నులు హైడ్రాలిక్ ప్రెస్ యొక్క సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగు & కమీషనింగు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 5,00,000/-(ది అడ్మిరల్ సూపరిటెండెంట్, విశాఖపట్నం వారి పేరు మీద)**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **15 జూన్ 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0053/1920** డిజిఎం(ఆర్‌పి)

# విజయభాను సంపాదకీయం

## స్వతంత్రతే ప్రధానం

యురోపియన్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికలు సంప్రదాయ, మధ్యస్థ పార్టీలలో వణుకు పుట్టించాయి. అతివాదమో, మితవాదమో ఏదో ఒక మార్గం అనుసరించే పక్షాలవైపు ప్రజలు కేంద్రీకృతమవున్న పోకడ కనిపించింది. బ్రిటన్ ప్రజలు కూడా బ్రెగ్జిట్ విషయంలో ఎటూ తేల్చ కుండా నానబెట్టే ధోరణిని తిరస్కరించారు. బ్రిటన్ ప్రధాని థెరిసా మే రాజీనామా చేసినప్పటికీ, ఆమె స్థానంలో వచ్చే కొత్త ప్రధానికి కూడా బ్రెగ్జిట్ సెగ తప్పదని ఈ ఎన్నికల ఫలితాలు సూచి స్తున్నాయి. యురోపియన్ పార్లమెంటులోని 28 దేశాలలో పెద్ద పార్టీలు తీవ్ర ఒత్తిడికి గురై కుంచించుకుపోయాయి. ఉదారవాద, పర్యావరణ, రైటిస్టు పార్టీలు బలం పుంజుకున్నా యి. పెద్ద పార్టీల స్థానంలో భిన్న భావజాలాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న చిన్న పార్టీలు పుట్టుకరావడం విశేషం. గతంలో యురోపియన్ పార్లమెంటులోని పెద్ద పార్టీలు లోపాయికారి అవగాహనతో వ్యవహారాలు నడిపేవి. కానీ ఇప్పుడు చిన్న పార్టీలు పెరుగుతున్నాయి. పర్యావరణం పట్ల అప్రమత్తత పెరుగడం వల్ల హరిత పార్టీలు 69 స్థానాలు గెలుచుకున్నాయి. కొన్ని దేశాలలో జాతీయవాద శక్తులు భారీగా బలపడలేదు కానీ స్థిరపడ్డాయి. చిన్నగా ప్రారంభమైన జాతీయవాద భావనలు క్రమంగా బలపడి దేశాన్ని వశ పరచుకోవడం ఇటీవల గమనిస్తున్నాం. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్రవాద భావజాలాల వైపు మొగ్గడం పాలకులకు హెచ్చరికగా చెప్పవచ్చు. బ్రిటన్ సమాజం ఈయూ అనుకూల వ్యతిరేక వర్గాలుగా చీలిపోవడంతో ఈ రెండు వాదన లకు బలంగా కట్టుబడి ఉన్న పార్టీలకు ప్రజలు మద్దతు ఇచ్చారు. మధ్యస్థంగా ఉన్న రెండు పెద్ద పార్టీలకూ ప్రజలు శిక్ష విధించారు. కొత్తగా అవతరించిన బ్రెగ్జిట్ పార్టీ ఈయూ నుంచి బ్రిటన్ వైదొలుగాలనే ఏకసూత్ర ప్రణాళికపై పోటీ చేసింది. బ్రిటన్ ప్రజలు రిఫరెండంలో ఈయూ నుంచి వైదొలుగాలని తీర్పు ఇచ్చిన తరువాత దానిని అమలుపరుచడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈయూతో తెగతెంపులు చేసుకున్న తరువాత అందులోని దేశాలతో వాణిజ్య సంబంధాలు ఎట్లా కొనసాగించాలనే విషయమై ఏకాభిప్రాయం కుదరడం లేదు. ప్రజల అభీష్టం మేరకు ఈయూ నుంచి వైదొలుగుతూనే కొత్త ఒప్పందాలతో పరోక్షంగా కొనసాగాలనే ఎత్తుగడలను బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్నది. దీనికి ప్రజలలోనే కాదు, అధికార పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఈ పార్టీ 33 శాతం ఓట్లు సాధించి లండన్ మినహా మిగతా ప్రాంతాలలో ప్రాబల్యాన్ని చాటుకున్నది. లండన్‌లో ఈయూ అనుకూల లిబ రల్ డెమొక్రాట్స్‌కు మద్దతు లభించింది. బ్రెగ్జి ట్ పార్టీ బలపడే క్రమంలో కన్సర్వేటివ్ పార్టీ పునాది దెబ్బతిన్నది. 1834లో అవతరించిన నాటినుంచి కన్సర్వేటివ్ పార్టీ ఇంత ఘోరంగా దెబ్బతినలేదు. ఈ పార్టీకి పదిశాతం ఓట్లు కూడా లభించక ఐదో స్థానంలో నిలిచింది. బ్రెగ్జిట్ తరువాత స్థానంలో ఉన్న లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ 20 శాతం ఓట్లు సాధించింది. ఇంగ్లిష్, స్కాటిష్ ప్రజలు వైరుధ్యం కూడా ఈ ఎన్నికలలో కనిపించింది. ఇంగ్లిష్ ప్రజలు ఈయూలో కొనసాగడానికి ఇష్టపడటం లేదు. ఇంగ్లండ్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించే స్కాట్‌లాండ్ ప్రజలు ఈయూకు అనుకూలంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో స్కాట్‌లాండ్‌లో స్కాటిష్ నేష నల్ పార్టీ బలాన్ని చాటుకున్నది. దాదాపు 38 శాతం ఓట్లు తెచ్చుకున్నది. భవిష్యత్తులో మధ్యస్థ పార్టీలు దెబ్బతిని, బ్రెగ్జిట్ అనుకూల, వ్యతిరే క భావనలు తీవ్రంగా వ్యక్తమవడం వల్ల బ్రిటన్‌లో సంక్షోభం మరింత తీవ్రతరం కావచ్చు. బ్రిటన్ ప్రజలు రిఫరెండంలో ఈయూ నుంచి వైదొలుగాలని తీర్పు ఇచ్చిన తరువాత దానిని అమలుపరుచడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈయూతో తెగతెంపులు చేసుకున్న తరువాత అందులోని దేశాలతో వాణిజ్య సంబంధాలు ఎట్లా కొనసాగించాలనే విషయమై ఏకాభిప్రాయం కుదరడం లేదు. ప్రజల అభీష్టం మేరకు ఈయూ నుంచి వైదొలుగుతూనే కొత్త ఒప్పందాలతో పరోక్షంగా కొనసాగాలనే ఎత్తుగడలను బ్రిటిష్ ప్రభు త్వం అనుసరిస్తున్నది. దీనికి ప్రజలలోనే కాదు, అధికార పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో యురోపియన్ సమాజాలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. ఆర్థిక సంక్షోభాలు తలెత్తుతు న్నాయి. యరోపియన్ కమిషన్, యురోపియన్ సెంట్రల్ బ్యాంక్, ఐఎంఎఫ్ పెత్తనం పెరిగిపోయి తమ స్వతంత్రత తగ్గిపోతున్నదనే ఆందోళన పలు దేశాలలో మొదలైంది.

## పెద్దచెరువు శుద్ధిసేవలో వారికి ధన్యవాదాలు

*జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్*



విజయనగరం : పెద్దచెరువు శుద్ధిసేవలో పాల్గొన్న ప్రతీఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. పెద్దచెరువు శుద్ధిసేవకు మేముసైతం అంటూ మంగళవారం పలుశాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పుర పాలక పారిశుధ్య సిబ్బంది ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు పెద్దచెరువులో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. పురపాలక సంఘం సమకూర్చిన గ్లౌజులు, మాస్కులు, కొంకులు, కత్తులు, చెత్తసేకరణ కవర్లు, డబ్బాలు పట్టుకొని చెరువు పరిశుభ్రతకు పూనుకున్నారు. చెరువు నుండి తొలగించిన వ్యర్థాలను పురపాలక వాహనాల్లో తరలించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ శుద్ధిసేవలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31 నాటికి చెరువులో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని పూర్తిచేస్తామన్నారు. జూన్ 1వ తేదీ నుండి పెద్దచెరువు పరిసర ప్రాంతాల సుందరీకరణపై పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తామన్నారు. ముందుగా ప్రజలు నడక, వ్యాయామం చేసేవిధంగా ప్రత్యేక వాకింగ్ ట్రాక్, జిమ్ పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు. పెద్దచెరువును శు ద్ధిచేసి రూపురేఖలు మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. 14 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును సుందరంగా తయారు చేయడంతో పాటు, కాలుష్యరహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. వాతావరణం కలుషితం కారాదని, భావితరాలకు మంచి వాతావరణం అందివ్వాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏజేసీ సీతారామారావు, ఏఎస్పీ నర్సింగరావు, డిఇఓ నాగమణి, డిఎం అండ్ హెచ్ఓ విజయలక్ష్మి, పిటిసి వైస్ ప్రిన్సిపల్ మెహర్‌బాబా, పంచాయతీ అధికారి సత్యనారాయణ, ఇన్‌ఛార్జి కమిషనర్ మత్స్యరాజు, ఎంహెచ్ఓ డా.రత్నదీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించిన అందరికి అభినందనలు

*జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్*



విజయనగరం : మంచి ఆలోచనతో అందరూ భాగస్వాములుగా ఎన్నికల విధులు నిర్వహించారని సమిష్టి కృషితో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించామని సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అందరికి అభినందనలు తెలిపారు. ఎన్నికల విధులకు హాజరైన పరిశీలకులతో సమన్వయం అయి ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం ఇచ్చిన సూచనలు, మార్పులు గమనించి విధులు నిర్వహించి కౌటింగ్ రోజు రాత్రికే0 ఫలితాలు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఎన్నికలను, కౌటింగ్ ప్రక్రియను ఎంతో హుందాగా నిర్వహించి పోలీసుశాఖ అధికారులకు కూడా సహకరించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎం.ఆర్.దామోదర్ కృతజ్ఞతలు తెలిపారు.

తక్కువ మంది సిబ్బంది ఉన్నా విధులపట్ల అంకితభావంతో పనిచేశారని పోలీసులను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్తకలెక్టర్-2 జె.సీతారామారావు, సబ్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ జె.వెంకటరావు, ఎఎస్పి నరసింహ రావు,రిటర్నింగ్ అధికారులు,జిల్లా అధికా రులు,పోలీస్ అధికారుల కలెక్టర్‌ను సన్మానించారు.

## వచ్చే నెల 1న జెడ్పీ సమావేశం

విజయనగరం: జిల్లా పరషత్ సర్వసభ్య సమావేశం వచ్చే నెల 1వ తేదీన జెడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని జెడ్పీ సి.ఇ.ఓ టి.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## డాక్టర్ గోపాలరరావుకు ఆంధ్ర వైయాకరణ వాచస్పతి బిరుదు ప్రదానం



విజయనగరం: స్థానిక లయన్స్ క్లబ్‌లో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గోపాలరావుకు స్థానిక కౌముదీపరిషత్ 84వ వార్షికోత్సవ సందర్భంగా ఆంధ్ర వైయాకరణ వాచస్పతి, కౌముది పరిషత్ బిరుదు ప్రదానం చేసింది. బిరుదుతో పాటు నగదు, బహూకరించారు. దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం సాహితీవేత్తలు నాకు ఇచ్చిన ఈ గౌరవానికి తెలుగుభాషపై నాకున్న మమకారాన్ని గుర్తించినందుకు కృతజ్ఞతలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది సాహితీవేత్తలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు. కొన్ని స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు గోపాలరావును సత్కరించారు.

విశిష్ట అతిధిగా విచ్చేసిన వై.బాబూరావు చేతుల మీదుగా పుస్కారం ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సర్వేశ్వరరావు., పి.వి.నరసింహరాజు, బి.హెచ్.సూర్యలక్ష్మి, బిజెపిజప్రతినిధి బవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## నీలాటి చెరువు నిన్నటి దశ

విజయనగరం: స్థానిక దాసన్నపేటలో నీలాటి చెరువు దాసన్నపేట, జమ్ము, నారాయణపురం ప్రాంతాల నివాసితులకు మంచినీటి చెరువుగా ఉండేది. కాలక్రమేణ దాని పిరస్థితి మారి పశువులతో ..పందులతో దర్శనమిస్తున్నాది. అంతేకాకుండా ఆ ప్రాంతంలో భూముల విలువలు పెరగడంతో రానురాను అది ఆక్రమణలకు గురి అవుతున్నాది. ఈ పరిస్థికి చలిచిన స్థానికులు జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్‌కు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం దీనిపై స్పందించిన కలెక్టర్ తక్షణం చెరువును రక్షించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మరలా పూర్వవైభవం తేవడానికి కృషిచేస్తామని అన్నారు. దీనిలో దాసన్న పేట యువకులు కోరాడ శంకరరావు,ముని గణేష్, కె.నాగరాజు, దాసరి సూర్య క్రాష్ తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ మాల్స్‌లో పేరు ముద్రిస్తే కారి బాగులు ఉచితంగా ఇవ్వాలి




విశాఖపట్నం : ఆసరా చీఫ్ ప్యాట్రన్ అడ్వకేట్ హబీబ్ సుల్తాన్ అలీ,ఆంధ్ర ప్రదేశ్ అవగాహన అధ్యక్షులు వీరుమామ వినియోగదారుడి మేలుకో,నీ హక్కుల కోసం పోరడు అనే నినాదం తో భారతః దేశం లో ఏడూ రాష్ట్రాలలో పని చేస్తున్న ఆసరా (అడ్వొకేట్స్ అసోసియేషన్ అఫ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ ) సంస్థ చీఫ్ ప్యాట్రన్ హబీబ్ సుల్తాన్ అలీ మరియు ఆంద్ర ప్రదేశ్ రాష్ట్ర అవగాహన అధక్షులు వీరుమామ తమ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇటీవల తమకు వొచ్చిన ఫిర్యాదులు మేరకు అలాగే దేశం లో కొన్ని మాల్స్ కి విధించిన జరిమానాలు వివరిస్తూ,ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం గోడ పత్రిక ఆవిష్కరించారుఎ షాపింగ్ మాల్స్ లో ఎట్టి పరిస్థితి లోను తమ లోగో ముద్రించి క్యారీ బాగ్స్ అమ్మరాదని చండీగఢ్ రాష్ట్ర వినియోగదారుల ఫోరమ్ ఇచ్చిన తీర్పు ప్రకారం , ఇది అందరికి వర్తిస్తుందని , ఒక మాల్ తమ బ్రాండ్ ను ముందుకు తీసుకెళ్లే మార్కెటింగ్ ప్రక్రియ లో వినియోగదారునికి క్యారీ బ్యాగ్లు అమ్మకూడదని ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ ప్యాట్రన్ హబీబ్ అన్నారుఎ ఇలా ప్రతి విషయంలో వినియోగదారుడు మోసపోకూడదనే ఉద్దేశం తో ఆంధ్ర ప్రదేశ్ అవగాహన అధ్యక్షులు వీరుమామ గారితో ఈ కార్యక్రమం చేపడుతున్నామని, ఎప్పుడు ఎవరికీ వినియోగ పరమైన ఎటువంటి సమస్య వొచ్చిన www asraa dఇన్ కు లాగ్ ఇన్ అయ్యి సంప్రదిచ్చవొచ్చని లేదా 9912999949 లో తెలపొచ్చని వీరుమామ అన్నారుఎ అనంతరం గోడ పత్రిక ఆవిష్కరించారు.



రాబోయే జివిఎంసి ఎలక్షన్‌లో 72 వార్డుల పరిధినుంచి 81 వార్డులుగా సంఖ్యను పెంచడం జరిగింది. ఇందులో 12 లేదా 13 వార్డులను ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కేటాయించాలని గ్రేటర్ విశాఖ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గంట్యాడ శంకరరావు జివిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధనల అమరేశ్వర్, మున్నం లక్ష్మీపూజ, శాంతి, కుమారి, పి. త్రినాధ్, లక్ష్మణరావు, యు. డిల్లేశ్వరి, మునపర్తి శ్రీను, చంద్రమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌తో సీఎస్, డీజీపీ భేటీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, డీజీపీ ఆర్పీ ఠాకూర్ సమావేశమయ్యారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈనెల 30న జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించిన ఏర్పాట్ల గురించి జగన్‌కు వీరు వివరిం చినట్టు సమాచారం. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృష్ణ ద్వివేది కూడా వైఎస్ జగన్‌ను కలిశారు. ముఖ్య మంత్రిగా ప్రమాణం స్వీకారం చేయ నున్న జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విశాఖపట్నం నగర పోలీసు కమిషనర్ మహేశ్ చంద్రలడ్డా కూడా జగన్‌ను కలిసి అభినందనలు చెప్పారు. మరోవైపు ఆయా శాఖల్లో ప్రస్తుత పరిస్థితులు, సుపరిపాలనకు చేపట్టాల్సిన మార్పులపై కసరత్తును వైఎస్ జగన్ కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. తిరుమల వెళ్లి అక్కడే బస చేసి 29 ఉదయం స్వామివారిని దర్శించుకుంటారు. అనంతరం తిరుమల నుంచి ప్రత్యేక విమానంలో కడప చేరుకుంటారు. కడపలో పెద్ద దర్గాను దర్శిస్తారు. తర్వాత పులివెందులకు వెళ్లి సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తారు.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

## సంకీర్తన



శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత,ప్రేత,పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజనాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి. ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

ండో ప్రతాపరుద్రునికి దర్శనం.. క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు. అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అద ృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజనేయస్వామి విగ్రహం లభ్యమైంది. పరమానంద భరితుడై రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు. స్వామివారే హెచ్చరించారు.. 17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగుతుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## అదీప్‌రాజ్, సత్యవతిమ్మకు శుభాకాంక్షలు తెలిపిన పరవాడ వైసీపీ శ్రేణులు



పరవాడ : పెందుర్తి స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను మరియు ఎంపీ డాక్టర్ సత్యవతిమ్మను మంగళవారము రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండలపార్టీ ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, పి.యస్ .రాజు, బురదరాజు, వెన్నెల సన్యాశిరావు తదితరులు పుష్ప గుచ్ఛము ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



గ్రేటర్ విశాఖ 15వవార్డు, శ్రీనగర్ స్వర్గీయ ఎన్టీఆర్ 96వజయంతి వేడుకలు పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మి శివప్రసాద్, బుజ్జి, గంట్యాడ శంకరరావు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కి ఘన నివాళి



మధురవాడ : తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకుడు ఎన్టీఆర్ 96 వ జయంతిని పురస్క రించుకొని పీఎంపాలెం క్రికెట్ స్టేడియం ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంగళవారం టీడీపీ పార్టీ నాయ కులూ ఘనంగా నివాళ్లర్పించారు. కార్య క్రమానికి హాజరైన తెలుగు దేశం నాయకులూ మాట్లా డుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేతగ అభి వర్ణించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలుపరచిన పథకాలు ఎనలేని వన్నారు. రాష్ట్ర ఉన్నతకి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో గోలగాని సన్యాసి రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద బాబు, జానకి రామ్, పాతిన ప్రసాద్, బోయే రమాదేవి, తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, అనాథలను ఆదరించాలి



చిన్నారులకు అన్నం, పండ్లు, స్వీట్లు అందజేస్తున్న ప్రదీప్, చెన్నా తదితరులు

విశాఖపట్నం : సమాజంలో వృద్ధులను, అనాథలను ఆదరించడం అందరి బాధ్యత అని సంఘ సేవకుడు ముడ్డాన ప్రదీప్ అన్నారు. విశాఖ హెల్పింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం జి.వి.ఎం.సి. 3వ వార్డు ఇందిరాగాంధీ నగర్‌లో ఉన్న ఆనందమార్గ్ ఆశ్రమంలోని అనాథ పిల్లలకు భోజనంతోపాటు పండ్లు, స్వీట్లు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారులు, వృద్ధులకు తమవంతు సేవ చేయాలనే దృక్పథం యువకులలో కలగడం హర్షణీయమన్నారు. విశాఖ కళాసంఘాల ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ నేటి యువత సమయాన్ని వృధా చేయకుండా చదువుతోపాటు సేవా కార్యక్రమాలవైపు మొగ్గు చూపడం మంచి పరిణామమన్నారు. 20 నుంచి 25 ఏళ్ల వయస్సు గల యువకులు వారి వారి సొంత వనరులతో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆనందమార్గ్ ఆశ్రమ యోగా గురువు ఆచార్య సౌమ్యానంద్ అవధూత్, నిర్వాహకులు చెన్నా గౌరీశంకర్, ఎం.తేజ, వి.అజయ్, కె.అవినాష్, ఎన్.జోత్న్స, పి.షణ్ముఖరావు, ఎ.రాజు, ఆర్.కార్తీక్, పి.చరణ్, కె.రాజేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ 25వవార్డు, లక్ష్మిటాకీస్ దగ్గర ఎంవిడిఎం హైస్కూల్ దరి స్వర్గీయ ఎన్టీఆర్ 96వజయంతి వేడుకలు పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. పేదలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 25వవార్డు అధ్యక్షుడు వాసుపల్లి దానేష్, కొల్లే సింహాచలం, హనీఫ్, సాయి బలరాం, ఎస్.అప్పారావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవంతికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు



భీమునిపట్నం : భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు ను సీతమ్మపేట తమ ఇంటికి విచ్చేసిన జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు ఎస్.ఈ ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, జే.డి అగ్రికల్చర్, జెసిపి వెంకటేశ్వర్‌రావు, జోన్-6 జోనల్ కమిషనర్, పంచాయితి రాజ్ ఎస్ ఇ, జి వీఎంసీ సీసీపీ, అగ్రికల్చర్ జాయింట్ కలెక్టర్, బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరయ్య స్వామి , వుడా సెక్రెటేరియస్, ఎక్స్ కార్పొరేటర్స్ గరికిన గౌరీ, మొల్లి అప్పారావు, హసిని ఎస్టేట్ స్టాఫ్, వైస్సార్సీపీ నాయకులు అందరూ అవంతీ శ్రీనివాసరావు ను అభినందించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తాను : ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం : స్థానిక మండలంలో ఎండీవో కార్యాలయంలో వై ఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రెసుమీట్ పరిచయ వేదికలో అన్ని డిపార్టమెంటుల వాళ్ళను పరిచయం చేసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు ముప్పయివేలు మెజారిటీ ఇచ్చి గెలిపించినందుకు అందరికి కృతజ్ఞతలు తెలియ జేశారు. చిత్తశుద్ధితో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తానని చెప్పారు. కళ్యాణపు లోవకు ఇన్ఫో చెయ్యాలంటూ పదమూడు చెరువులను అభివృద్ధి చెయ్యాలంటూ మరియు లక్ష్మీపురం చెరువును కోనేటి చెరువుగా చెయ్యాలంటూ మరియి రోడ్ల విషయంలో అస్తవ్యస్తంగా వున్నాయంటూ ముందుగా ఆర్ అండ్ బి వాళ్ళు రోడ్ల అభివృద్ధి విషయంలో ముందుగా ప్రతివక్కరకు తెలియజేసి ఆపై రెడ్ మార్కు ఇచ్చి కొంతసమయాం ఇచ్చి అప్పుడు అభివృద్ధి కార్యక్రమం మొదలు పెట్టాలన్నారు పంచాయితీ రెవిన్యూ స్థలాలు అర్హులకు అందేవిదంగా మీనిర్ణయాలు మాఫైలో కూడపెడితే బాగుంటుందన అప్పుడే మనం అభివృద్ధిలో ముందుకివెళ్ళడానికి అవకాశం ఉంటుందని అన్నారు అలాగే వెల్ఫేర్ స్కీమ్స్ మరియు ఇండస్ట్రీస్ దేవలెప్ విషయంలోకూడా చర్య తీసుకుంటానన్నారు మరియు మరియు మెడికల్ విషయంలోకూడా ఎంకన్నపాలెంలో పిహెచ్‌సి ఏర్పాటు చేయాలన్నారు ప్రజలు అభిమానంతో గెలిపించినందుకు నెలరోజులులోపు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానన్నారు మరియు చోడవరం మైదాన ప్రాంతం అయినప్పటికీ అటు ఏజెన్సీకి రూరల్కి ఇటు పట్టణానికి నడివొడ్డున ప్రాంతం కావున అనకాపల్లి టు మాడుగుల నాలుగులైన్ల రోడ్లు వస్తా యంటూ మరియు నర్సీపట్నం బొడ్డిపల్లి టు చోడవరం ఆరులైన్ల రోడ్లు వస్తాయంటూ దీని విషయంలో ఆర్ అండ్ బి వాళ్ళ చొరవతీసు కుంటు న్నారంటూ అన్నారు.

యువతి యువకులకు అవకాశాలు చుపిస్తాము దీనివల్ల యువతకు ఉపాధి కల్గుతుందని అన్నారు ప్రతివక్క డిపార్టు మెంటువారు ఎస్టిమేషన్ వేసి ఇవ్వా లంటూ మీరుస్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోకుండా మాఫైలో పెడితే మంచిచేయడానికి చూస్తామన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ సత్తా చాటండి
### ఓటమి విజయానికి నాంది : చినరాజప్ప



పెద్దాపురం : ప్రజా పోరాటంలో గెలుపు, ఓటమి సహజమని, గెలిచినప్పుడు ఉప్పొంగిపోయి, ఓడినప్పుడు నిరాశపడడం, ప్రజానేతలకు తగదని పెద్దాపురం తెలుగుదేశం శాసనసభ్యులుగా విజయం సాధించిన చినరాజప్ప అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన దివంగత యన్‌టిఆర్ 96వజయంతి వేడుకలలో చినరాజప్ప పాల్గొని యన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పార్టీ ఓటమి మొదటిసారి కాదని, గతంలోవలే మరలా తెలుగుదేశం పార్టీ తిరిగి అఖండ విజయం సాధించగలదని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేశానని, దానికి నిదర్శనంగా పెద్దాపురం ప్రజలు తిరిగి నన్ను ఎన్నుకొని విజయం ప్రసాదించారని, వారందరికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో, కార్యకర్తలు, అభిమానులు ఐక్య మత్యంగా నిలబడి అన్ని స్థానాలను గెలుచుకుని, పెద్దాపురం నియోజకవర్గం యొక్క ప్రభావం చూపించాలని కార్యకర్తలను కోరారు. గతంలో నేను ఉపముఖ్యమంత్రి హోంమంత్రి హోదాలో కొంతమందిని కలుసుకోలేకపోయి వుండవచ్చును. కాని ఇప్పుడు నేను శాసనసభ్యుడును. అన్ని వేళలా అందరికి అందుబాటులో ఉండి అభివృద్ధికి, సంక్షేమానికి పనిచేస్తానని చినరాజప్ప తెలిపారు. ఎవరి ఆధిపత్యానికి, బెదిరింపులను లెక్క చేయనని, ప్రజాక్షేమం కొరకు ఎంతటి సాహసానికైనా వెనుకాడనని, ప్రజలే నా కుటుంబమని, వారికి హృదయపూర్వక ధన్యవాదాలని చినరాజప్ప తెలిపారు.

పార్టీ సీనియర్ కార్యకర్త కమ్మెల సుబ్బారావు మాట్లాడుతూ టీడీపీ పార్టీ పెట్టిన నాటినుండి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనుకునే వ్యక్తి చంద్రబాబు అని, ఇంతవరకు పార్టీ నెంపాను నిలబెట్టి, కాపాడిన వ్యక్తి చంద్రబాబు అని సుబ్బారావు అన్నారు. ప్రతి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవానికి సరాసరి, తప్పనిసరిగా అందాలన్న ఆకాంక్షతో, పరిపాలనపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వలన అధికార యంత్రాంగంలో వచ్చిన వ్యతిరేకత కూడా ఓటమికి కారణమని సుబ్బారావు తెలిపారు. ఛైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో చినరాజప్ప గెలుపు ఒక సంచలనమని, రాజప్ప చేసిన అభివృద్ధి, సంక్షేమంలకు కృతజ్ఞతగా చినరాజప్ప విజయం ఒక నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివనాగరాజు, ఎంపీపీ ముత్యాల వీరభద్రరావు, కోటి, కలగపల్లి రాము, రంధి సత్యనారాయణ, అడబాల కుమారస్వామి, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని చినరాజప్పను పూలమాలలతో సత్కరించారు.

# తగరపువలసలో మజ్జిగ చలివేంద్రం



భీమునిపట్నం : తగరపువలస వాస్తవ్యులు ఊడికల పైడిరాజు, దేవి దంపతులు (మణికంఠ ఎంటర్ ప్రైజస్) తాతా థియేటర్ ఎదురుగా వారి ఆధ్వర్యంలో మజ్జిగ చలి వేంద్రం ఏర్పాటు చేసినందుకు వారికి వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ప్రతి ఒక్కరూ సేవ వైపు అడు గులు వేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచినందుకు గర్వంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో సూరి, దిలీప్, సత్యసాయి యూత్ రాజు పాల్గొన్నారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL**
**GOVT. OF INDIA, MINISTRY OF FINANCE**
**# 31-31-21, Sri Narayana Bhavan,**
**Saibaba Street, Dabagardens, Visakhapatnam-20**

**O.A. 63/2019**

Between :
LIC Housing Finance Ltd., Visakhapatnam ...Applicant
And
Sri R. Kanaka Rao ...Defendant
To,
**DEFENDANT:**
Sri. R. Kanaka Rao,
S/o. Sri. R. Venkata Rao,
D.No. 4-46-5, SF-C/2, Hema Plaza,
China Waltair, Visakhapatnam

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED.**

1. Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10:30 A.M** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **04-06-2019** to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
4. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this the 1st day of May, 2019**

Signature of the Officer
Authorised to Issue Summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL**
**GOVT. OF INDIA, MINISTRY OF FINANCE**
**# 31-31-21, Sri Narayana Bhavan,**
**Saibaba Street, Dabagardens, Visakhapatnam-20**

**O.A. 64/2019**

Between :
LIC Housing Finance Ltd., Visakhapatnam ...Applicant
And
Smt. R. Chaitanya ...Defendant
To,
**DEFENDANT:**
Smt. R Chaitanya,
W/o. Sri. R. Kanaka Rao,
D.No. 4-46-5, SF-C/2, Hema Plaza
China Waltair, Visakhapatnam

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED.**

1. Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10:30 A.M** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **13-06-2019** to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
4. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this the 17th day of May, 2019**

Signature of the Officer
Authorised to Issue Summons

# భీమిలి, తగరపువలసలో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి



భీమునిపట్నం : తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు 97వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ లో అధ్యక్ష కార్యదర్శిలు గంటా నూకరాజు మరియు గొలగాని. నరేంద్రకుమార్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బ్యాంకు కొలనీ, చిన్న బజార్ జంక్షన్‌లో ఉన్న రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పాలు, రొట్టెలు మరియు బిస్కెట్లు పంపిణీ చేసారు . స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ. 300 లకు పైగా చలనచిత్రాల్లో నటించి తెలుగువారి గుండెల్లో చెరగణిముద్రవేసుకున్న మహానటుడు అన్న నందమూరి తారకరామారావు అని ని కొనియాడిరి. తెలుగువారికి ఏదో ఒకటి చేయాలన్న దృఢ సంక ల్పంతో వచ్చిన నిర్ణయమే తెలుగుదేశం పార్టీ ని స్థాపనకు అవకాశం వచ్చిందని చెప్పారు. అనుకున్నట్లు గానే పార్టీని స్థాపించిన 9 నెలలోనే అధికారంలోకి వచ్చి సామాన్యుడికి రాజ కీయ చైతన్యం కల్పించారని గంటా నూకరాజు గుర్తు చేసారు. జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలన్నింటిని ఒకతాటిమీదకి తెచ్చి నేషనల్ ఫ్రంట్ ని ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో రాజకీయ సంచలనమయ్యారని, గంటా నూకరాజు తెలిపారు. అలాగే తగరపువలసలో డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొప్పలరమేష్ ఆధ్వ ర్యంలో స్థానిక రాజవీధిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, అనంతరం బైపాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి రమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం స్థానిక ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పాలు,రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ . కనకదుర్గ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పల నాయుడు, అప్పి కొండ నూకరాజు, గూడుపు రాజు, వి.పోతురాజు, ఊళ్ళ దుర్గారావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, కొక్కిర అప్పన్న, గండి బోయిన పొలిరాజు, దాసరి వెంకటేష్, మట్టా దాసు, కంచెర్ల కామేష్, తగరపువలస నాయుకులు సెక్రటరీ దేముళ్ళు, చిలకా నర్సింగరావు, ఆదిబాబు,రవ్వ వెంకటరావు,తమ్మిన సూరిబాబు, బంక. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

### జూన్ 2 నుంచి 7వరకు జనరల్ విభాగాల కౌన్సెలింగ్

### ఎన్‌సిసి, సిఏపి, దివ్యాంగులు, క్రీడా విభాగాలు, ఎస్ఎస్ఎస్ విభాగాలకు కౌన్సెలింగ్

### ప్రవేశాల సంచాలకులు ఆచార్య నిమ్మ వెంకటరావు

ఆంధ్ర యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పీజీ కోర్సుల్లో, విజయనగరం గురజాడ అప్పారావు వర్సిటీలో పీజీ కోర్సులో, ఏయూ సమీకృత ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఆసెట్, ఆఈట్ ప్రవేశ పరీక్షల కౌన్సెలింగ్ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక విభాగాలయిన ఎన్‌సిసి, సిఏపి, దివ్యాంగులు, క్రీడాకారులు, ఎన్ఎస్ఎస్ విభాగాలకు కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తారు. జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు జనరల్ విభాగాలకు కౌన్సెలింగ్ జరుగుతుందని ప్రవేశాల సంచాలకులు ఆచార్య నిమ్మ వెంకట రావు తెలిపారు.



**నేటి నుంచి ప్రత్యేక విభాగాలకు...**

బుధవారం ఉదయం 9 గంటల నుంచి పెదవాల్తేరు విశాఖ ఐ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. 29న ఎన్‌సిసి, సైనికోద్యోగుల విభాగాలకు సర్టిఫికేట్ల పరిశీలన, 30న దివ్యాంగులు, క్రీడాకారుల విభాగాలకు, 31న జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విభాగాలకు సర్టిఫికేట్ల పరిశీలన జరుపుతారు.

**జూన్ 2 నుంచి జనరల్ విభాగాలకు....**

జూన్ 2వ తేదీ నుంచి జనరల్ విభాగాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, విజయవాడల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లి విద్యార్థులు తమ సర్టిఫికేట్ల పరిశీలన జరుపుకోవాలి. అనంతరం జూన్ 3 నుంచి 8వ తేదీ వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. తొలి దశ సీట్లను జూన్ 11వ తేదీన వెల్లడిస్తారు. తొలి దశలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు జూన్ 11నుంచి 13వ తేదీలోగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది.

రెండో దశ సర్టిఫికేట్ల పరిశీలన జూన్ 16 నుంచి 18వ తేదీ వరకు జరుపుతారు. రెండో దశ కౌన్సెలింగ్‌కు వెబ్ ఆప్షన్లు జూన్ 16 నుంచి 19వ తేదీ వరకు ఇవ్వాలి. రెండో దశ సీట్ల కేటాయింపు జూన్ 24న జరుగుతుంది. రెండో దశలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు జూన్ 24 నుంచి 27వ తేదీ లోపు ఫీజు చెల్లించాలి. తరగతులు జూలై 1 నుంచి ప్రారంభం అవుతాయి.

**నాలుగు హెల్ప్‌లైన్ కేంద్రాలు ఏర్పాటు....**

ఆసెట్, ఆఈట్ సర్టిఫికేట్ల పరిశీలను విశాఖపట్నంలో ప్రవేశాల సంచాలకుల కార్యాలయం, శ్రీకాకుళం గాయిత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్, విజయనగరంలోని ఎంఆర్ కాలేజ్, విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తమ సమీప కేంద్రంలో విద్యార్థులు సర్టిఫికేట్ల పరిశీలనకు హాజరు కావచ్చును.

సర్టిఫికేట్ల పరిశీలనకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే ఆన్‌లైన్‌లో నిర్ణీత రుసుమును చెల్లించే అవకాశం కల్పిస్తున్నారు. ఫీజు చెల్లించిన విద్యార్థులు నేరుగా సర్టిఫికేట్ల పరిశీలన జరుపుకునే అవకాశం ఏర్పడుతుంది. విద్యార్థులు ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్ www.auvspdoa.in నుంచి రిజిస్ట్రేషన్ రుసుము ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చును.

**సర్టిఫికేట్లు పరిశీలన....**

కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, ర్యాంకు కార్డు, మార్కుల జాబితాలు, ప్రొవిజనల్ సర్టిఫికేట్, టిసి, స్టడీ సర్టిఫికేట్లు, స్థానికత ధృవీకరణ పత్రం, పదోతరగతి మార్కుల జాబితా, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఇతర విశ్వవిద్యాలయాలలో చదివిన విద్యార్థులు మైగ్రేషన్ సర్టిఫికేట్‌లను, వైద్యాధికారి నుంచి శారీరక ధృఢత్వ సర్టిఫికేట్ తీసుకురావాలి.

పైన పేర్కొన్న సర్టిఫికేట్‌ల జెరాక్స్ ప్రతులను గెజిటెడ్ అధికారి సంతకంతో రెండు సెట్లు తమ వెంట తీసుకురావాలి.

## ఓటమి బాధను దిగమింగి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

*మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు*



నర్సీపట్నం : ఓటమి బాధను దిగమింగి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశంలో అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. తాను మంత్రిగా చేసినంత కాలం ఎక్కడా అవినీతికి పాల్పడలేదన్నారు. దీంతో ఎన్నికల్లో డబ్బులు పంచలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నిజాయితీతో కూడిన రాజకీయాలు మాకు నేర్పారన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలకు ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయన్నారు. దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలో నాలుగు చోట్ల బిజెపి ఎంపి అభ్యర్థులు గెలవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నాలుగు చోట్ల బ్యాలెట్ పేపర్‌తో రీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ లాంటి నాయకులకే ఓటమి తప్పలేదన్నారు. ఓటమి బాధను కార్యకర్తలు మర్చిపోయి స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయానికి అంతా కలిసి పని చేయాలన్నారు.



నియోజకవర్గంలో వైసిపి నాయకులు దౌర్జన్యాలకు పాల్పడితే తిరగబడతాయని హెచ్చరించారు. నియోజకవర్గంలో టీడీపీకి ఓట్లు వేసిన వారికి అండగా ఉండాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రకటించిన నవరత్నాల హామీలను ఒక్కొక్కటిగా చేతులెత్తేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్, నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ ఎంపిపిలు సుకల రమణ మ్మ, శింగంపల్లి సన్యాసిదేముడు, సుర్ల లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీలు కరక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ రామారావు 96 జయంతి వేడుకలు ఘనంగా జరుపుతున్నారు ఇందులో భాగంగా 49 వ వార్డు పరిధిలోగల మల్కాపురం ప్రధాన కూడలి వద్ద 49వ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు ఇదే తరహాలో 49 వ వార్డు దుర్గ నగర్ సాయిబాబా ఆలయం వద్ద వార్డు ఉపాధ్యక్షుడు మజ్జి మాలి నాయుడు ఆధ్వర్యంలో 96ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్ జోహార్ అంటూ నినాదాలు చేశారు అనంతరం మజ్జి మాలి నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను సాధనలకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నిలాపు జోగిబాబు కాకి పోలిరెడ్డి సర్వసిద్ధి శ్రీ లక్ష్మి ఉరుకుటి పైడిరాజు ఉరుకుటి నర్సింగరావు కామరాజు తెలుగు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## డిగ్రీ పరీక్షా ఫలితాల విడుదల

భీమునిపట్నం : భీమిలి ఎస్.వి.ఎల్.ఎన్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి. ఏ, బి. కాం, బి. ఎస్ సి , బి జేడ్సి పరీక్షా ఫలితాలు మంగళవారం వచ్చాయని కళాశాల ప్రిన్సిపల్ దయాకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ బి ఏ లో పదిహేను మంది, బి కాం లో 14 మంది, బి ఎస్ సి ,బిజేడ్సి లో 24 మంది ఉతీర్ణత సాదించారని తెలిపారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి



గొలుగొండ : మంగళవారం సాయంత్రం మండలంలో వర్షం కురిసే సమయంలో పిడుగు పడటంతో పశువులు మేపుతున్న రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలో చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన నల్లబెల్లి మంగరాజు(50)అనే రైతు పశువులను మేపడానికి రిజర్వాయర్ సమీపంలోకి వెళ్లాడు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో అతనిపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పిడుగు ప్రమాదంలో మృతి చెందిన మంగ రాజుకు ఒక కుమారుడు ఉన్నాడు. అనుకోని ప్రమాదంతో మంగరాజు మృతితో కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది.

## ఘనంగా 47 వార్డుల్లో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం 47వార్డు పరిధిలోగల నెహ్రూ నగర్ లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంశీ కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 96 వ జయంతి వేడుకలు జరుపుకున్నారు ముందుగా వార్డు అధ్యక్షులు వంశీ కిషోర్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి రేవల్ల సత్యనారాయణ టిఎన్టియుసి జిల్లా జనరల్ సెక్రెటరీ నక్క లక్ష్మణరావు మాత శ్రీను పొట్టిమూర్తి శంకర్ సాధికార మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీదాసాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



విజయనగరం: స్థానిక సంతపేట జగన్నాధస్వామి ఆలయవలో కొలువైన ఉన్న శ్రీ దాసాంజనేయస్వామివారి సన్నిధిలో గత మూడురోజులుగా జరుగుతున్న శ్రీవాల్మీకి రామాయణంలో సుందరకాండ సామూహిక పారాయణం నేటితో ముగిసింది.

ఈ సందర్భం గా శ్రీదాసాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు జివివి జగన్నాధా చార్యులు పర్యవేక్షణలో అర్చకులు పి.వెంకటరమ ణాచార్యులు , అప్పలనరసింహాచార్యులు, జగన్నాధ సేవా సమితి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీక్షేత్రమ్‌లో హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ఉదయం 8 గంటలకు హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని, ఆంజనేయస్వామికి 14 రకాలైన ద్రవ్యములను సమర్పిస్తూ, స్వామికి ప్రీతిపాత్రమైన మన్యుసూక్తమును 14 సార్లు పారాయణం చేయడం జరుగుతుందని, అనంతరం తమల పాకులతో

సహస్రనామార్చన, సింధూరంతో అష్టోత్తరనామార్చన జరుగు తుందని, భక్తులందరూ పాల్గొనాలని దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు ఒక ప్రకటనలో కోరారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



కాకినాడ : తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 96వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.2019 సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీ పరాజయం చెందిన తదనంతరం జరిగిన వేడుకలలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు మాజీ ఉపముఖ్యమంత్రి,హోం పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప కేక్ కట్‌చేసి అభిమానులకు పంచారు.

ఈసందర్భంగా మాజీ మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో కార్యకర్తలే బలం అన్నారు.తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్‌టిఆర్‌దే అన్నారు.ఎన్‌టిఆర్ పేదల కొరకు ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలుగువారి ఘనత ప్రపంచానికి చాటి చెబుతున్న మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.

సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ప్రతి పక్షంగా ప్రజలకు అండగా ఉంటామన్నారు.అలాగే కాకినాడ గ్రామీణం సర్పవరం కూడలిలో జరిగిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, రాజప్ప కలసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుల్లా సుధాచందు, కర్రి వెంకటరాజు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుజాతి స్ఫూర్తిప్రదాత

- కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ జిల్లాగా పేరు మార్చాలి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్



విశాఖపట్నం: తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 96 జయంతి వేడుకలు బీచ్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బి.వి. రామ్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం నిలబెట్టింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్లో ప్రాంతీయ పార్టీ స్థాపించి తొమ్మిది మాసాలు అధికారం చేపట్టిన ఘనత ఎన్టీఆర్ ఒకరికే ప్రపంచంలో సాధ్యమైంది, చరిత్ర అంటే ఇది రామ్ గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఎన్నో పౌరాణిక సినిమాలు నేటికి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా మిగిలాయని మరియు రాజకీయాల్లో పెను మార్పులు తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుంది అన్నారు.

వైయస్ఆర్ సీపీ అధినేత మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో కృష్ణా జిల్లా పేరును ఎన్టీఆర్ జిల్లాగా మారుస్తారని ప్రకటించారు దాన్ని ఆచరణ రూపంలో పెట్టమని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ కోరారు.

ఎన్టీఆర్ రాజకీయ సంస్కరణ లో మార్పులు తీసుకొచ్చారు అలాగే యువతకు పెద్ద పీట వేసింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. నేటికీ ప్రజల గుండెల్లో ఆరాధ్య దేవుడిగా ఉన్నారంటే అది ఆయన ప్రజలకు చేసిన మంచి పనులే కారణమని తెలిపారు.

## పారిశ్రామిక ప్రాంతంలో ఎమ్మెల్యే గణబాబు సుడిగాలి పర్యటన



ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు మంగళవారం వార్డులో సుడిగాలి పర్యటన చేశారు ఇందులో భాగంగా ముందుగా 48వ వార్డు రామకృష్ణాపురం పెట్రోల్ బంక్ వద్ద స్వర్గీయ 96 ఎన్టీఆర్ జయంతి వేడుకలు సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

అనంతరం ప్రకాష్ నగర్ జీవీఎంసీ హైస్కూల్లో

పదవతరగతి విద్యార్థులకు చక్కని ప్రతిభ నేర్పిన ఉపాధ్యాయులకు ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారావుకు ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదగా సన్మానించారు జీవీఎంసీ హైస్కూల్ లో నూతనంగా ప్రభుత్వ కళాశాలలో ప్రారంభోత్సవం చేశారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రేపటినుండిపదో తరగతి ఉత్తీర్ణత అయిన విద్యార్థులుఇంటర్ మీడియట్ లో అన్ని గ్రూపులకు దరఖాస్తు చేసుకోవచ్చని అదేవిధంగా ఒకేషనల్ కోర్సు ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం ప్రవేశ పెట్టామని ఆయన అన్నారు పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నో ఏళ్ల చిరకాల వాంఛ కోరిక ఇప్పుడు నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.

# నేరేళ్ళవలస కాలనీలో పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు



భీమునిపట్నం : భీమిలి మండలం నిడిగట్టు పంచాయతీ నేరేళ్ళవలస కాలనీ లో పారిశుద్ధ్య సమస్యల తో ప్రజలు బాద పడుతున్నారు. ఈ ప్రాంతాలలో సరి అయిన వీధి కాలువలు లేకపోవడంతో వాడుక నీరు ఎక్కడికక్కడ నిలిచి పోవడం కాలువలు నిండిపోయి ఆ నీరు రోడ్ ల పై కి వచ్చి రోడ్ లు మీద నిలిచి పోయి రోడ్ లు ఎన్నిసారులు వేసినా పాడై పోతున్నా సంభందిత అధికారులు పట్టించు కోక పోవడంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దానికి తోడు కాలువల నీరు రోడ్ మీదకు వదలడం వల్ల అక్కడ ప్రజలు ఆ మురికి నీటివల్ల ఈగలు, దోమలు వల్ల ఆక్కడ వారు అనారోగ్య పాలు అవుతున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రోడ్డుకు ఆనుకొని ఉన్న నివాస గృహాలు నిత్యం ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై పంచాయతి అధికారులకు పిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని తెలిపారు. వెంటనే డ్రైనేజీ వ్యవస్థ క్రమ బద్దీకరణ చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



గ్రేటర్ విశాఖ 15వవార్డు, రామాలయం వీధి దరి సింహాచలం ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 96వజయంతి వేడుకలు పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడుతున్న మందుల షాపులు

పెద్దాపురం : పెద్దాపురం పట్టణం వేడికి పెట్టింది పేరు. భూగర్భ జలాలు నిల్వలేకపోవడం, చెరువులు ఆక్రమించడం, వృక్షాలు తొలగించడం, సిమెంటు రోడ్లు, సముద్ర మట్టానాకి 100 అడుగులు ఎత్తున పట్టణ ప్రజలు నివసించడం వంటి అనేక సమస్యలతో, పట్టణ ప్రజలు ఎండ తీవ్రతను తట్టుకోలేక పోతున్నారు. ఈ తాపం తగ్గడానికి ప్రజలు మందుల షాపులను ఆశ్రయించక తప్పడం లేదు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతివారు ఏదో రకమైన మందులు వాడక తప్పడం లేదు. సాధారణంగా వ్యాధులతో బాధపడేవారు కాక ఎండ వేడిమితో వాంతులు, విరేచనాలు, జ్వరాలు మొదలగు వ్యాధులు సోకడంతో కొంతమంది ఆసుపత్రులకు పరిమితం అయితే, సామాన్యులు తాత్కాలిక ఉపశమనం కొరకు మందలు షాపులను ఆశ్రయించక తప్పడం లేదు. దీంతో పెద్దాపురం పట్టణంలో గల మందుల షాపులతో జనం కిటకిటలాడుతున్నారు.

**గ్రేటర్ విశాఖ 24వవార్డు, టీడీపీ అర్బన్ జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు, జన్మభూమి కమిటీ సభ్యురాలు బెహరా వెంకటరత్నం ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 97వజయంతి వేడుకలు పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.**



# ఎన్టీఆర్ సేవలు ఆదర్శం

## - ఊపిరి ఉన్నంత వరకు మీ.. సేవ కే - ఎమ్మెల్యే బాలకృష్ణ



హిందూపురం: ఊపిరి ఉన్నంత వరకు మీ.. సేవకే నని ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. నందమూరి తారక రామారావు రాజకీయ రంగంలో రాణించి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని ఎమ్మెల్యే నందమూరి ఎమ్మెల్యే పేర్కొన్నారు. రెండో సారి ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. రామారావు 97వ జయంతిని పురస్కరించుకొని పట్టణం లోని ఎన్టీఆర్ కూడలిలో ఆయన విగ్రహానికి ఆయన సతీమణి వసుందర దేవితో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కోసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూపురం నుంచి ఎమ్మెల్యేగా అన్న ఎన్టీఆర్ ను మూడుసార్లు ఎన్నుకోవడం, సోదరుడు హరికృష్ణను మంత్రిగా చూడడం, తనను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించడం తమపై ప్రజలకు ఉన్న నమ్మకం, అభిమానమేనన్నారు. గత ఎన్నికల కంటే అధిక మెజార్టీని ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన చివరి రక్తపు బొట్టు ప్రజల సేవకే అని తెలిపారు.

ఎమ్మెల్యే సతీమణి వసుంధర మాట్లాడుతూ... నియోజవర్గ ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు. ప్రభుత్వం ఏదైనా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

# 22 సిలెండర్లు సీజ్ : విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి టి.హరికృష్ణ

విజయనగరం: జిల్లాలోని గంట్యాడ మండలం రామవరం గ్రామంలో సిరిపురపు నాగమణి, అదే గ్రామానికి చెందిన సిసెట్టి సన్యాసమ్మ ఇంట్లో శ్రీకాకుళం రీజనల్ విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు వారికి వచ్చిన సమాచారం మేరకు ఆకస్మిక దాడి చేయగా నాగమణి ఇంట్లో 8 హెచ్‌పి, 9 ఇండెన్, అలాగే సన్యాసమ్మ ఇంట్లో 2 ఇండెన్, 3 హెచ్.పి సిలెండర్లు వ్యాఆర నిమిత్తం అక్రమంగా వినియోగిస్తున్నారని ఎతలిసి సీజ్ చేశామని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి టి.హరికృష్ణ తెలిపారు. నాగమణి ఇంట 17 సిలెండర్లు ఉన్నాయని వాటి విలువ 33వేల 290 రూపాయలని, అలాగే సన్యాసమ్మ ఇంటి ఉన్న సిలెండర్ల విలువ 8 వేల 690 రూపాయలని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీతో కొనుగోలు చేసిన సిలెండర్లు వ్యాపారాలు వాడటం..అధిక సంఖ్యలో సిలెండర్లు కలిగి ఉండటం నేరమని తెలిపారు. అధిక సంఖ్యలో నివాసప్రాంతాల్లో సిలెండర్లు ఉంటే ఏదైనా ప్రమాదం జరిగితే ఆస్తి ప్రాణ నష్టాలు వాటిల్లుతాయని హెచ్చరించారు. ఈ మేరకు వటిని సీజ్ చేశారు.

ఈ దాడిలో విజిలెన్స్ అధికారులు సిఐ స్వామినాయుడు, ఎస్.ఐ కిరణ్‌కుమార్, ఇర&ఐ ఏవిడిఎస్ఎస్ఎన్ మూర్తి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మనో వికాసానికి క్రీడలు అవసరం

## ప్రముఖ న్యాయవాది కోలగట్ల తమ్మన్నశెట్టి



విజయనగరం: వేసవి శెలవుల్లో పిల్లలకు ఆటగటు, పాటలులతో పాటు సంగీతం, నాట్యం, తైక్వాండోలలో శిక్షణ ఇస్తే వారిలో మనోవికాసం కలుగుతుందని ప్రముఖ న్యాయవాది కోలగట్ల తమ్మన్నశెట్టి అన్నారు. స్థానిక థెరిసాక్లబ్ నిర్వహించిన సమ్మర్ కోచింగ్ కేంప్‌ను సందర్శించారు. అక్కడ ఎలియన్స్ క్లబ్ శిక్షణ పొందుతున్న బాలబాలికలకు కోడిగుడ్లు, బిస్కెట్లు తదితర ఆహార పధార్థాలను ఆయన పంపిణీ చేశారు. సుమారు 300 మందికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యడ్ల గణేశ్, మేకా కాశాప్రకాశరావు, సిహెచ్.సత్యనారాయణ, వై.నలమహారాజు, తిరుపతిరావు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశాజ్యోతి అన్న ఎన్టీఆర్ - మాజీ ఎమ్మెల్యే బండారు



సబ్బవరం : పేదల ఆశాజ్యోతి అన్న ఎన్టీఆర్ అని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తిపేర్కొన్నారు. సబ్బవరంలో మూడు రోడ్ల కూడలిలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొని మూడు రోడ్ల కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల టిడిపి నాయకులు ఒకరి తరువాత ఒకరు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని అంతకాపల్లి గ్రామంలో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మంగళవారం పూలమాలలు వేసి టిడిపి పార్టీ అధ్యక్షులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆశా జ్యోతి అని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని టిడిపి శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మిడతాడ మహలక్ష్మినాయుడు, కొటాన అప్పారావు, గండి దేముడు, గవర అప్పారావు, పిబివిఎస్ఎన్ బుచ్చిరాజు, శరగడం శంకర్రావు, గండి ముత్యాలనాయుడు,కొత్తూరు గెడ్డప్ప, రేషిపూడి రమణ, పల్ల తాతారావు, కోరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అనధికార ఆర్ ఓ ప్లాంట్ తొలిగించిన అధికారులు



మధురవాడ : జీవీఎంసీ మహావిశాఖ మధురవాడ జోన్ వన్ పరిధిలో ఉన్న నాలుగు,ఐదు వార్డులో బోరు బావి ని ఉపయోగించి ఆర్ ఓ ప్లాంట్లు గా ఏర్పాటు చేసి అక్రమంగా ఇష్టానుసారంగా అమ్ముకున్న వ్యక్తులపై మంగళవారం ఉదయం జోన్ వన్ జెడ్ సి పి దుర్గాప్రసాద్ కొరడాజులిపించారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ పి దుర్గా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పీఎం పాలెం సమీపంలో ఉన్న ఏ ఎస్ ఆర్ నగర్ వద్ద, ఐదో వార్డ్ లో ఉన్న శివశక్తి నగర్ ప్రాంతంలో, ఈ రెండు చోట్ల కొందరు వ్యక్తులు బోరు బావిని ఉపయోగిస్తూ భూమిలో ఉన్న నీరు అంతటినీ వారే అక్రమంగా అమ్ముకుంటున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు వాటిని మంగళవారం ఉదయం జోన్ వన్ వాటర్ సిబ్బంది తో కలిసి వారి వద్ద ఉన్న మంచినీటి మోటార్లను, ఇతర పరికరాలను అదుపులోకి తీసుకొని, ఆ వాటర్ ప్లాంట్లను సీజ్ చేశామని జెడ్ సి దుర్గా ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జోన్ వన్ వాటర్ సప్లై విభాగం డి ఈ ప్రసాద్ రావు, వాటర్ సప్లై వర్క్ ఇన్స్పెక్టర్లు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# కందుకూరి వీరేశలింగం సామాజిక కార్యకర్తలకు ఆదర్శం



ములగాడ: సంఘ సంస్కర్త రచయిత మాన్య శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు సామాజిక కార్యకర్తలకు ఆదర్శమని పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి రామ్మూర్తి అన్నారు స్థానిక మల్కాపురం 49 వ వార్డు ప్రకాష్ నగర్ గ్రంథాలయంలో కందుకూరి శతవర్ధంతి సమావేశంలో ముఖ్యఅతిథిగా రామ్మూర్తి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు స్త్రీల విద్య కోసం బాల్య వివాహాల నిషేధం కోసం ఎంతో కృషి చేశారని ఆయనను ఆదర్శంగా తీసుకుని సంఘ సంస్కరణకు నడుంబిగించాలని పిలుపునిచ్చారు కందుకూరి శతవర్ధంతి సమావేశాలు సోమవారం ప్రారంభమైన మంగళవారం ముగిసాయి ఎంత చక్కని కార్యక్రమం నిర్వహించిన గ్రంథాలయం సభ్యులు రచయితలను జాతీయ సేవ పధకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ పి ఎస్ భాగ్యలక్ష్మి అభినందనలు తెలిపారు ఈ సమావేశంలో ప్రముఖ రచయిత బిసత్యానందం కే సత్తి రాజు నరసింహం సత్య నారాయణ మూర్తి అప్పలనాయుడు గ్రంథాలయం అధికారి అజయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కొయ్యూరు : మండల కేంద్రంలో ఎన్టీఆర్ 95వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ జిసిసి చైర్మన్ ఎంవివిఎస్.ప్రసాద్ హాజరై ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ కార్యకర్తలు మనోధైర్యంగా ఉండాలన్నారు.

# పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

## జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్.రమణమూర్తి



కంచరపాలెం : పరిశరాల శుభ్రత అందరు బాద్యత గా భావించి ఎప్పటికపుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి స్థానిక ప్రజలకు సూచించారు. ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది మర్రిపాలెం, పార్వతినగర్ ,హుసేన్ నగర శివ నగర్ పలు ప్రాంతల్లో మంగళవారం ఉదయం ఆయన పర్యటించారు.

డ్రైన్లు, దోమల నివారణ పై అవగహన తడి పొడి చెత్తపై స్థానిక ప్రజలకు అవగహన కల్పించారు. పార్వతి నగర్ అపార్ట్‌మెంట్ సమీపంలో నిత్యం డ్రైన్లు నిండిపోవడంతో తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు అయనకు పిర్యాదు చేశారు. స్పందించిన ఆయన అపార్టుమెంట్ వాసులకు పిలిచి మరమ్మత్తులు చేసుకోవాలిసిందిగా సుచించారు లేనిపక్షంలో చర్యలు తీసుకుం టామని హెచ్చ రించారు. వార్డు పరిధిలో పారిశుద్య సమ స్యలు వుంటే నేరుగా తన దృష్టికి తీసు కురావాలని అయన కోరారు.

ఈ కార్యక్రమం లో ఎస్ఐ రమణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిది ఐటిఐ కూడలి ప్రధాన రహదారి వద్ద దివంగత నేత తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముక్యమంత్రి ఎన్టీఆర్ 97 వ జయంతి వేడుకలు టిడిపి 41 వ వార్డు అధ్యక్షుడు పెంటకొట త్రినాద రావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈమేరకు కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే గణబాబు కూడలి వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహనికి పూల మాలలు వేసి అంజలి ఘటిం చారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటు నినాద్యాలు చేశారు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకు టీడీపీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు మాజీ కార్పొరేటర్ పెంటకోట వీర లక్ష్మి వార్డు మరియు టిడిపి నాయకులు మహిళా కార్యకర్తలు సీని యర్ నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో ఏబిఎం విద్యార్థుల విజయపరంపరం



నర్సీపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ 6వ సెమిష్టర్ పరీక్షా ఫలితాల్లో నర్సీపట్నం ఏబిఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయపరంపరం కొనసాగించారు. ఎంపిసిలో సిహెచ్.సాయివరలక్ష్మి 9.7, ఎస్‌విఎస్.శ్రావణి 9.6, జి.మణికంఠ గంగాధర్ 9.5, ఎంపిసిఎస్‌లో ఆర్.పెదసత్తిబాబు 8.8, సిబిజెడ్‌లో కె.రాజేశ్వరి 9.3, పి.సాయిలక్ష్మి 9.1, ఎస్.రామలక్ష్మి 9.0, బయోటెక్‌లో పి.సత్తిబాబు, ఎస్.శ్రీను 9.2, బికాం(ఒకేషనల్)లో పి.రమ్య 8.68, బిఎ స్పెషల్ తెలుగులో ఆర్.రాజకుమారి 8.67లు విజయం సాధించారు. ఈ సందర్భంగా అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మంగళవారం కళాశాల కరస్పాండెంట్ ఎ.జమీలు, కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబు, సీనియర్ అధ్యాపకులు వి.వాసు, ఎవి.రమణాచారి, ఎన్.రామకృష్ణ, వి.సింహాచలం, పి.సత్యనారాయణ, రాజు నాయుడు అభినందించారు.

